క్లుప్తంగా

బాలా త్రిపుర సుందరికి బంగారు ఆభరణం


బంగారు ఆభరణాన్ని అందజేస్తున్న సిరి సహస్ర

నెల్లిమర్ల రూరల్: మండలంలోని పెద్ద బూరాడ పేటలో స్వయంభువుగా వెలసిన బాలా త్రిపుర సుందరీదేవి ఆలయాన్ని చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరిసహస్ర శుక్ర వారం సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకంగా తయారు చేయించిన బంగారు ఆభరణాన్ని బహూకరించారు. ఆల యానికి చేరుకున్న సిరిసహస్రకు అర్చకులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని సిరి సహస్ర ఆకాంక్షించారు. కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, సభ్యులు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక ప్రజావేదిక


సిబ్బందిని ప్రశ్నిస్తున్న పీడీ కల్యాణ చక్రవర్తి

భోగాపురం: మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ ఉప్పాడ అనూషారెడ్డి అధ్యక్షతన పీడీ కల్యాణచక్రవర్తి అధ్వర్యంలో ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక శుక్ర వారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్ పీ సభ్యులు తమ పరిశీలనలో గమనించిన అంశాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కిశోర్‌కుమార్, ఏపీడీ శ్రీనివాస్, డీపీఓ వెంకటరమణ, భానోజీరావు, ఆదిబాబు, తదితరులు పాల్గొన్నారు.

తూనికలు, కొలతల మోసాలపై అప్రమత్తం


మాట్లాడుతున్న తూనికలు, కొలతల శాఖ జిల్లా అధికారి మధుసూదన్‌రెడ్డి

విజయనగరం అర్బన్: తూనికలు, కొలతల మోసాలపై వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలని తూనికలు, కొలతలు శాఖ జిల్లా అధికారి మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్ర వారం స్థానిక డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాతీయ వినియోగదారుల దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన.. వినియోగదారులకు జరుగుతున్న నష్టాలను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రేఖ, వాణిజ్య విభాగాధిపతి ఎస్.ఈశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గమ్మ సేవలో అశోక్ గజపతిరాజు


అశోక్‌గజపతిరాజుకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఈఓ రామరావు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక గజపతిరాజు శుక్ర వారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన అశోక గజపతిరాజుకు స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేయగా, ఆలయ ఈవో కేఎస్ రామరావు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

- ప్రతికూల వాతావరణంతో జీవనోపాధికి గండి
- ప్రభుత్వం నుంచి సాయం అందక మత్స్యకారుల అవస్థలు
- ఇబ్బంది పడుతున్న సుమారు 20 వేల మంది మత్స్యకారులు


చింతపల్లి తీరంలో అలల ఉధృతి

వరుస తుఫాన్లతో.. మత్స్యకారులు విలవిల

పూసపాటిరేగ: సముద్రమే సర్వస్వంగా జీవిస్తున్న మత్స్యకారులను ప్రకృతి వైపరీత్యాలు కుంగదీస్తున్నాయి. ఈ ఏడాది జూన్ నెల నుంచి ఎప్పుడూ లేనివిధంగా తుఫాన్లు వరుసగా రావడంతో వేట సాగక మత్స్యకారులకు జీవనోపాధి కరువైంది. తరుచూ వాయుగుండం, అల్పపీడనం హెచ్చరికలతో కెరటాలు ఉగ్రరూపం దాల్చడంతో మత్స్యకారులు ఇళ్లకే పరిమితమవుతున్నారు. బంగాళాఖాతంలో వరుసుగా ఏర్పడుతున్న అల్పపీడన ద్రోణుల ప్రభావంతో సముద్రంలో అలలు ఉవ్వెత్తున లేస్తున్నాయి. ఈ నేపథ్యంలో సముద్రంలో చేపల వేటకు ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నెల నుంచి జూన్ నెలలో 45 రోజుల పాటు ప్రభుత్వం వేటకు విరామం ఇవ్వడంతో ఇంటికే పరిమితమయ్యారు. ఆ తర్వాత నుంచి ప్రకృతి వైపరీత్యాలు, తుఫాన్ల హెచ్చరికలతో ఇంతవరకు సక్రమంగా వేట సాగలేదు. ప్రభుత్వం ప్రకటించిన మత్స్యకార భరోసా సాయం రూ. 20 వేలు కూడా ఇంతవరకు అందలేదు. దీంతో ఏమి చేయాలో తెలియక మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తుఫాన్ నేపథ్యంలో తాజాగా నాలుగు రోజులుగా అధికారులు సముద్రంలో చేపల వేట నిలిపి వేయించారు. వేట లేని సమయంలో ప్రత్యామ్నాయం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని పలువురు మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. వేట నిలిపివేసిన సమయానికి బియ్యం, నగదు సాయం చేయాలని కోరుతున్నారు.

19 గ్రామాల్లో..

జిల్లాలో తీరప్రాంత మండలాలైన పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లో గల 19 మత్స్యకార గ్రామాలలో 20 వేల మంది మత్స్యకారులు జీవిస్తున్నారు. వారిలో సుమారు 5 వేల మంది వేట చేయగా.. వారిపై పరోక్షంగా మరో 15 వేల మంది ఆధారపడి జీవిస్తున్నారు. పూసపాటిరేగ మండలంలో చింతపల్లి, నీలగెడ్డపేట, చింతపల్లిబర్రిపేట, చింతపల్లిపెద్దూరు, కొత్తూరు, పతివాడబర్రిపేట, తిప్పలవలస, తమ్మయ్యపాలెం, పులిగెడ్డ, కోనాడ, బొడ్డుగురయ్యపేట, బొడ్డు వెంకటేషుపేట.. భోగాపురం మండలంలో చేపలకంచేరు, ముక్కాం, కొండ్రాజుపాలెం, చినకొండ్రాజుపాలెం, చోడిపల్లిపేట, ఎర్రముసలయ్యపాలెం, తదితర గ్రామాల్లో మత్స్యకారులు చేపల వేటపైనే ఆధారపడి జీవిస్తున్నారు. పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లో 885 వరకు రిజిస్ట్రేషన్ బోట్లు ఉన్నాయి.

ఉపాధి లేదు..

తుఫాన్లు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో వేట లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మత్స్యకార భరోసా సాయం కూడా అందించలేదు. వేట లేని సమయంలో మత్స్యకారులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

– బర్రి చినఅప్పన్న , జిల్లా మత్స్యకార సహకార సొసైటీ అధ్యక్షుడు, విజయనగరం

మూడు రోజులుగా వేటను నిలిపివేశాం..

అధికారుల సూచనలతో మూడు రోజులుగా వేటను నిలిపివేశాం. అలలు ఉగ్రరూపం దాల్చడంతో వలలు, బోట్లు కొట్టుకుపోతున్నాయి. జెట్టీ నిర్మించాలని కోరుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. వేట లేని సమయంలో మత్స్యకారులకు నగదు సాయం చేయాలి.

– ఎర్రయ్య , మత్స్యకారుడు, పులిగెడ్డపేట

వరి పనలను ఆరబెట్టాలి..


వర్షాలు తగ్గిన వెంటనే పొలాల్లో ఉన్న వరి పనలను ఆరబెట్టుకోవాలని మండల వ్యవసాయాధికారి పూర్ణిమ సూచించారు. మండలంలోని కొత్తపేటలో శుక్రవారం ఆమె పర్యటించి, తడిసిన వరి పంటను పరిశీలించారు. తడిసిన ధాన్యం నుంచి మొలకలు రాకుండా ఉండేందుకు లీటర్ నీటికి 50 గ్రాముల ఉప్పు కలిపి సరిపడా పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీఎస్‌డీటీ ఆర్. శంకరరావు, ఏఈఓ నాగరాజు, వీఏఏ శ్యామ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

– నెల్లిమర్ల రూరల్

రామాయణ పారాయణం


సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం సీతారామస్వామి దేవస్థానంలో సహస్ర శ్లోకి రామాయణ పారాయణం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. విశాఖపట్నానికి చెందిన భగవత్ రామానుజ దాస బృంద సభ్యులు శ్రీమద్రామాయణంలో ఉన్న 24 వేల శ్లోకాలను 1050 శ్లోకాలుగా సంకలనం చేసి శ్లోకి రామాయణ పుస్తకాన్ని తయారు చేశారు. ఈ సహస్ర శ్లోకి రామాయణాన్ని 108 పుణ్యక్షేత్రాల్లో పారాయణం చేస్తున్నట్లు బృంద సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఈఓ వై. శ్రీనివాసరావు, అర్చకులు సాయిరామాచార్యులు, నరసింహాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

– నెల్లిమర్ల రూరల్

కష్టమంతా గంగపాలు..


సతివాడలో పంటపొలాల్లో ఉన్న వరి దిబ్బలు

- 24 హెక్టార్లలో తడిచిన వరి పంట
- చాలా చోట్ల పొలాల్లోనే వరి దిబ్బలు

నెల్లిమర్ల రూరల్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో గడిచిన మూడు రోజుల నుంచి మండల వ్యాప్తంగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన వరి పంట చాలా వరకు పంటపొలాల్లోనే ఉండిపోయింది. సుమారు 24 హెక్టార్లలో వరి పనలు పొలాల్లోనే ఉండిపోవడంతో అన్నదాత ఆందోళన చెందుతున్నాడు. మండలంలో ఇప్పటికే 3,196 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. కాస్త ఆలస్యంగా వరి కోతలు ప్రారంభించిన రైతులు వర్షానికి దొరికిపోయారు. ఆరుగాలం కష్టపడి, ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి సేద్యం చేశామని, అకాల వర్షంతో తీవ్రంగా నష్టపోయామంటూ కొత్తపేట,


కొత్తపేటలో పనల మీద ఉన్న ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేస్తున్న రైతు

గొర్లిపేట, కొండవెలగాడ, ఒమ్మి, చంద్రంపేట, సతివాడ, తదితర గ్రామాల రైతులు కన్నీటిపర్యంతమయ్యారు. ఇదిలా ఉంటే పనల నుంచి మొలకలు రాకుండా ఉండేందుకు ఉప్పు ద్రావణం పిచికారీ చేయాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

స్థలం కేటాయించండి

పూసపాటిరేగ: మండల కేంద్రంలోని బూడివీధి, యాతపేట, సాలిపేట శ్మశానవాటికలకు స్థలం కేటాయించాలని పలువురు కోరారు. మండల కేంద్రంలో తహసీల్దార్ తాడ్డి గోవింద అధ్యక్షతన శుక్ర వారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు శ్మశానాలకు స్థలాలు కేటాయించాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అలాగే భూ సంబంధిత సమస్యలపై అర్జీలు సమర్పించారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి అరుణ కుమారి మాట్లాడుతూ.. రెవెన్యూ సదస్సుల ద్వారా అందించిన సేవలకు ఎటువంటి రుసుం చెల్లించనవసరం లేదన్నారు. కార్యక్రమంలో సర్వేయర్ గణ


సమస్య తెలియజేస్తున్న గ్రామస్తుడు

పతిరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మాధురి, ప్రజాప్రతినిధులు పతివాడ అప్పలనాయుడు, మహంతి జనార్ధనరావు, టొంపల సీతారాం, పిన్నింటి లక్ష్మునాయుడు, మురపాల బోగేష్, పిన్నింటి సన్యాసినాయుడు, పిన్నింటి అప్పలనాయుడు, పీడీఏ ప్రసాద్, ఆర్. సత్తిబాబు, పలువురు రైతులు పాల్గొన్నారు.

వరి పంట పరిశీలన

విజయనగరం రూరల్: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పొలాల్లో మునిగిపోయిన వరి పంటను మండల వ్యవసాయాధికారి లత శుక్రవారం పరిశీలించారు. మండలంలోని గాజులరేగ ప్రాంతంలో ఆమె పర్యటించి, రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, మండలంలోని 22 గ్రామాల్లో 1411 హెక్టార్లలో వరి నాట్లు వేయగా.. ఇప్పటివరకు 1400 ఎకరాల్లో కోతలు పూర్తయ్యాయన్నారు. ఆయా రైతులు వరి పంటను కాపాడు


వరి పంటను పరిశీలిస్తున్న ఏఓ లత

కున్నారని తెలిపారు. అయితే గాజులరేగ, జొన్నవలస ఏరియాలో 11 హెక్టార్లలో నాట్లు ఆలస్యంగా పడడంతో కోతలు పూర్తి కాలేదన్నారు. తడిచిన వరి పంటపై ఉప్పు ద్రావణం పిచికారీ చేయాలని సూచించారు.

అన్నదాతను ఆదుకోవాలి

విజయనగరం ఫూల్‌బాగ్: వర్షాలకు నష్టపోయిన అన్నదాతను ప్రభుత్వమే ఆదుకోవాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. శుక్ర వారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం ఉమ్మడి జిల్లాల్లో వరి రైతులు బాగా నష్టపోయారని చెప్పారు. వారందరికీ నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే తడిచిన ధాన్యం కొనుగోలు చేసేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

ఆంగ్ల భాషపై పట్టు తప్పనిసరి

విజయనగరం అర్బన్: బోధన సిబ్బందితో పాటు బోధనేతర సిబ్బంది కూడా ఇంగ్లిష్ భాషపై పట్టు సంపాదించుకోవాలని సీతం ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు అన్నారు. గాజులరేగ సీతం ఇంజినీరింగ్ కళాశాలలో బోధనేతర సిబ్బందికి స్పోకెన్ ఇంగ్లిష్‌పై నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డీవీ రామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామకంతం భూములపై దృష్టి సారించండి

విజయనగరం రూరల్: గ్రామాల్లో ఉన్న గ్రామకంతం భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపైనే ఉందని ఎంపీపీ మామిడి అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో ఇంజినీరింగ్ సహాయకులు, స్థానిక సర్వేయర్లు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తిరుపతినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాక్టికల్ నాలెడ్జ్ ముఖ్యం

భోగాపురం: ఉద్యోగ సాధన కోసం ప్రతి విద్యార్థికీ ప్రాక్టికల్ నాలెడ్జ్ ముఖ్యమని మాజీ మంత్రి, అవంతి విద్యా సంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. చెరుకుపల్లి అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో జ్ఞాన్ 2కె24 పేరుతో నిర్వహించనున్న వైజ్ఞానిక వేడుకలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తరగతి గదిలో చెప్పే పాఠాలతో పాటు ప్రయోగశాల పరిజ్ఞానంపై అవగాహన ఉన్నప్పుడే ఉద్యోగాలు సాధించగలమని చెప్పారు. కార్యక్రమంలో ఎమిరేట్స్ అండ్ ఫార్మర్ ప్రొఫెసర్ ఆర్‌వీ రాజ్‌కుమార్, ఇన్ఫోసిస్ గ్రూప్ ప్రాజెక్ట్ మేనేజర్ నర్రా సురేష్ పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాల్సిందే..

- వ్యవసాయ శాఖ ఎ.డి నాగభూషణరావు

పూసపాటిరేగ: వర్షాల నుంచి వరి పంటను కాపాడుకోవడానికి జాగ్రత్తలు పాటించాల్సిందేనని వ్యవసాయశాఖ ఎ.డి నాగభూషణరావు అన్నారు. మండలంలోని కుమిలి, రెల్లివలస, అల్లాడపాలెం గ్రామాల్లో శుక్రవారం పర్యటించి, తడిచిన వరి కుప్పలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొలకలు రాకుండా తడిచిన వరి పనలపై ఉప్పు ద్రావణం పిచికారీ చేయాలని సూచించారు. ఆయన వెంట ఏఓ కె. నీలిమ, తదితరులు పాల్గొన్నారు.


రైతులకు సూచనలు ఇస్తున్న ఎ.డి నాగభూషణరావు, ఏఓ నీలిమ, తదితరులు

అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

- డీసీసీ అధ్యక్షుడు మరిపి విద్యాసాగర్

విజయనగరం ఫోర్ట్: అంబేడ్కర్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్‌షా దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డీసీసీ అధ్యక్షుడు మరిపి విద్యాసాగర్ డిమాండ్ చేశారు. అమిత్ షా తీరును నిరసిస్తూ శుక్రవారం నగరంలోని తోటపాలెం సర్కిల్‌లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమిత్‌షాను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ గేదెల తిరుపతి, దుర్గాప్రసాద్, రామరాజు, శ్రీనివాస్, బంగారునాయుడు, ఆదిబాబు, పద్మనాభం, మోహన్, తదితరులు పాల్గొన్నారు.


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న విద్యాసాగర్

రహదారి ప్రమాదాల నియంత్రణకు చర్యలు

- ఎస్పీ వకుల్ జిందాల్

విజయనగరం క్రైమ్: రహదారి ప్రమాదాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎస్పీ వకుల్ జిందాల్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా విజయనగరం రూరల్ పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. స్టేషన్ పరిసరాలు, ప్రాపర్టీ రూమ్, లాకప్ సెల్స్, సీజ్‌వాహనాలను పరిశీలించారు. రికార్డులు, సీడీ ఫైల్స్ తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గంజాయి అక్రమ రవాణా, వినియోగం, విక్రయాల నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలన్నారు. రహదారి ప్రమాదాలు తరచూ జరిగే బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి స్టాపర్లు, స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు, రూరల్ సీఐ బి.లక్ష్మణరావు, ఎస్సై వి.అశోక్‌కుమార్, ఎస్‌బీ సీఐ ఏవీ లీలారావు, ఇతర పోలీస్ అధికారులు, ఎంఎస్‌పీలు, దత్తత పోలీసులు పాల్గొన్నారు.


రూరల్ పోలీస్‌స్టేషన్‌లో వార్షిక తనిఖీలు చేపడుతున్న ఎస్పీ వకుల్ జిందాల్